


WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

# విజయ కెరటం

తెలుగు దినపత్రిక

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY




ఆగస్టు 30 ఆదివారం 2026 | సంపుటి : 18 | సంచిక : 207 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

SATURDAY AUGUST 30 2026 | VOL:18 | ISSUE: 207 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed

## ఖర్గేకు న్యాయం చేయాలి : రాహుల్ గాంధీ డిమాండ్

హైదరాబాద్: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు న్యాయం చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష? నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఉత్తరాఖండ్ హల్ద్వానీలో చేపట్టిన 'శుద్ధి' కార్యక్రమం'పై ఎస్సి/ఎస్‌టి చట్టం కింద కేసు నమోదు చేయాలని అన్నారు. న్యూఢిల్లీలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ చర్యను 'నేరం'గా ఆయన అభివర్ణించారు. కాంగ్రెస్ అధ్యక్ష?్నడు ఖర్గేకు న్యాయం చేయాలని, ఈ చర్యపై కేసు నమోదు చేయాల్సిందిగా ప్రధాని మోడీ అధికారులను ఆదేశించాలని పేర్కొన్నారు. ఖర్గేకు న్యాయం జరిగేలా చూడటం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల భాద్యత అని అన్నారు. రాజ్యాంగంప్రకారం అంటరానితనం నిషేధమని, అది నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. అయినా బిజెపి/ఆర్ఎస్ఎస్‌లు ఆ చర్యను పాటిస్తున్నాయని మండిపడ్డారు. 'ఆ ప్రదేశం నినాదాలతో కలుషితమైంది' అని ఉత్తరాఖండ్ బిజెపి అధ్యక్ష?్నడు



## టిబెట్‌లోనూ జలవిలయం.. నిజాలు దాస్తున్న డ్రాగన్

టిబెట్-నేపాల్ సరిహద్దులో భారీ వరదలతో తీవ్ర నష్టం

విలయానికి సంబంధించిన వీడియోలు చైనాలో తొలగింపు

అంతర్జాతీయంగా వైరల్ అవుతున్న భయానక దృశ్యాలు

వరద నష్టం కాకుండా సహాయక చర్యలకే చైనా మీడియా ప్రాధాన్యం

వందలాది మంది గల్లంతైనా వివరాలు వెల్లడించని అధికారులు

టిబెట్-నేపాల్ సరిహద్దులోని గైరాంగ్ పోర్టు ప్రాంతంలో సంభవించిన జల ప్రళయానికి సంబంధించిన భయానక దృశ్యాలు



# ఓట్ల తొలగింపుపై సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన.. SIRపై సీఈసీకి లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 29::**

తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(SIR) ప్రక్రియపై ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపుపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన సమగ్ర పరిశీలన అవసరమని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ూ×= ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించేందుకు ప్రస్తుతం ఉన్న గడువు సరిపోదని పేర్కొన్నారు. గడువును మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని కోరారు. వలస కూలీలు, రోజువారీ కూలీలు.. తమ ఓటు హక్కు వివరాలను పరిశీలించుకునేందుకు, అవసరమైన పత్రాలను సమర్పించేందుకు అదనపు సమయం ఇవ్వాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నందున అదనపు సిబ్బంది అవసరమని సూచించారు. ఈ మూడు ప్రాంతాల్లో అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను(జు=ూలు) నియమించాలని కోరారు. ూ×= ప్రక్రియను వికేంద్రీకరించాలని సీఈసీకి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## దశాబ్దాల భూ సమస్యకు పరిష్కారం

### రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లు పంపిణీ చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**తుంగతుర్తి (విజయ కెరటం స్టేట్ బ్యూరో గౌస్)**


సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నూతన్‌కల్‌లో నూతన్‌కల్, మద్దిరాల మండలాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా పెండింగ్‌లో




(మిగతా 2వ పేజీలో..)

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

హైదరాబాద్ : బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం



(మిగతా 2వ పేజీలో..)

## మమతా బెనర్జీపై కేసు ఫైల్

హైదరాబాద్: టీఎంసీ అధ్యక్షురాలు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై కోల్‌కతా పోలీసులు శనివారం సుమోటో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తృణమూల్ ఛత్రపరిషద్ (టీఎంసీపీ) నిర్వహణలో కోల్‌కతా హైకోర్టు విధించిన షరతులను ఆమె ఉల్లంఘించారని పేర్కొన్నారు. మమతా బెనర్జీతో పాటు టీఎంసీపీ సమావేశం నిర్వాహకులపై కూడా హాస్టింగ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదైందని, విచారణ చేపట్టనున్నామని అన్నారు. శుక్రవారం సెంట్రల్ కోల్‌కతాలోని క్యాథడ్రల్ రోడ్‌లో తృణమూల్ విద్యార్థి విభాగం (టీఎంసీపీ) వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.



## మంత్రి శ్రీధర్ బాబుతో మారిషస్ మంత్రి భేటీ



**హైదరాబాద్ ఆగస్టు 29 విజయకేరటం ప్రతినిధి**

మారిషస్ పబ్లిక్ సర్వీస్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ మంత్రి లుచ్‌మనన్ పెంతియా శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో పరిపాలన, టూరిజం, ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, నైపుణ్యాభివృద్ధి, విద్యా తదితర రంగాల్లో 'తెలంగాణ -- మారిషస్' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు గల అవకాశాలు, కార్యాచరణపై ఇరువురు ప్రధానంగా చర్చించారు. ఆనతికాలంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న 'తెలంగాణ'ను తమ దేశం అత్యంత నమ్మకమైన భాగస్వామిగా పరిగణిస్తోందని ఈ సందర్భంగా మారిషస్ మంత్రి లుచ్‌మనన్ పెంతియా పేర్కొన్నారు. మారిషస్ ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆధునిక పరిపాలనా విధానాలపై

(మిగతా 2వ పేజీలో..)

## ఏజెన్సీలో డ్రోన్లతో వైద్య సేవలు.. సీఎం చంద్రబాబు ప్రకటన

ఏపీలోని ఏజెన్సీ ప్రాంతాల్లో డ్రోన్లతో వైద్య సేవలు

మందులు, రక్త నమూనాల రవాణాకు డ్రోన్ల వినియోగం

పీహెచ్‌సీలను జిల్లా ఆసుపత్రులతో అనుసంధానించేలా ప్రణాళిక

టెక్నాలజీతో ప్రజల ప్రాణాలు కాపాడటమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు

మారుమూల ప్రాంతాల్లోని ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యం అందిస్తామని హామీ

ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాలకు వైద్య సేవలను వేగంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాంకేతికతను వినియోగించుకోనుంది. డ్రోన్ల ద్వారా మందులు, వైద్య పరికరాలను సరఫరా చేసే



విజయకెరటం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# నేపాల్‌లో ప్రకృతి విధ్వంసం...

# హిమాలయాల్లో మృత్యుఘోష

నేపాల్-టిబెట్ సరిహద్దు ప్రాంతంలో ఆగస్టు 26, 2026న సంభవించిన ఆకస్మిక వరదలు హిమాలయ ప్రాంతాన్ని తీవ్రంగా కుదిపేశాయి. గ్లాసియల్ కొలాప్స్ వల్ల ఈ భారీ మంచు, రాళ్ళు, బురద ప్రవాహం భోటెకోశి, త్రిశూలి నదుల్లోకి ప్రవేశించి సునామీలా గ్రామాలను, పట్టణాలను ముంచెత్తింది. ఇటీవలి నేపాల్‌లో సంభవించిన అత్యంత విధ్వంసకర ప్రకృతి విపత్తుల్లో ఒకటి.నేపాల్ పోలీసులు, విపత్తు నిర్వహణ అధికారుల ప్రకారం మృతుల సంఖ్య 626కు చేరుకుంది. తప్పిపోయిన వారి సంఖ్య 2,400కు పైగా ఉంది. టిబెట్ ప్రాంతంలోనూ పలువురు మృతి చెందారు. వందల మంది గల్లంతయ్యారు. మొత్తం బాధితుల సంఖ్య లక్షకు పైగా ఉందని రెడ్‌క్రాస్ అంచనా వేసింది. విదేశీ పర్యాటకులు, ట్రెక్కర్లు, హైడ్రోపవర్ ప్రాజెక్టు కార్మికులు తప్పిపోయిన వారిలో ఉన్నారు. కొన్ని మృతదేహాలు దిగువన భారతదేశం వైపు నదుల్లో కూడా కనిపించాయి.

**కారణం...**

భూకంపం కారణంగా వరదలు వచ్చినట్లు భావించినా, అమెరికా జియాలజికల్ సర్వే తదితర నిపుణులు హిమానీనదం కూలిపోవడం, ఆ తర్వాత ఏర్పడిన భారీ శిథిలాల ప్రవాహమే మూల కారణమని నిర్ధారించారు. రసువా, నువాకోట్, ధాడింగ్ జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. రోడ్లు, వంతెనలు, హైడ్రోపవర్ ప్రాజెక్టులు భారీగా ధ్వంసమయ్యాయి. అనేక గ్రామాలు బురదల్లో కూరుకుపోయాయి.

**సహాయక, రక్షణ చర్యలు...**

నేపాల్ సైన్యం, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు నాలుగు రోజులుగా రక్షణ చర్యలు కొనసాగిస్తున్నాయి. 3,700 మందికి పైగా ప్రజలను రక్షించారు. అయితే కొండ ప్రాంతాలు, ధ్వంసమైన రోడ్లు, చెడు వాతావరణం వల్ల హెలికాప్టర్ సహాయం కష్టతరమవుతోంది. ఒక ఆనకట్ట లాంటి సరస్సు ఏర్పడి మళ్లీ వరదలు రావచ్చని హెచ్చరికలు ఉన్నాయి. చైనా వైపు కూడా రక్షణ చర్యలు జరుగుతున్నాయి.

**మానవ సంక్షోభం...**

ఈ విపత్తు కేవలం ప్రాణనష్టం మాత్రమే కాదు. వేలాది మంది ఇళ్లు, జీవనోపాధి కోల్పోయారు. పర్యాటక రంగం, విద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా దెబ్బతిన్నాయి. హిమాలయ ప్రాంతంలో వాతావరణ మార్పులు, హిమానీనదాల కరిగిపోవడం వల్ల ఇలాంటి విపత్తులు పెరుగుతున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**320 మంది భారతీయులు గల్లంతు...**

నేపాల్ వరదల్లో 320 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. త్రిశూలి-1 హైడ్రోపవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 63 మంది భారతీయ కార్మికులను రక్షించారు . తమిళనాడు నుంచి వచ్చిన 21 మంది పర్యాటకులను రక్షించి, కాఠ్మండు నుంచి ఢిల్లీకి పంపించారు. భారత ప్రభుత్వం నేపాల్, చైనా అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తూ రక్షణ, సహాయ చర్యల్లో సహకరిస్తోంది. కుటుంబాలు తమ వారి కోసం ఆచూకీ కోసం ఎదురుచూస్తున్నాయి. రక్షణ చర్యలు నాలుగో రోజు కూడా కొనసాగుతున్నాయి. భయానక వాతావరణం నెలకొన్నా నేపథ్యం లో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. నేపాల్ ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థలు సహాయం అందిస్తున్నాయి. అయితే పర్వత ప్రాంతాల్లో రక్షణ చర్యలు సవాలుగా మారుతున్నాయి. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ, తప్పిపోయిన వారి ఆచూకీ కోసం చర్యలు చేపట్టాల్సిన అవసరం. ఈ విపత్తు ప్రకృతి శక్తికి మానవాళి ఎంత బలహీనమో మరోసారి గుర్తు చేస్తోంది.

– సమీ, సీనియర్ జర్నలిస్ట్.

# మంత్రి శ్రీధర్ బాబుతో మారిషస్ మంత్రి భేటీ

మొదటి పేజీ తరువాయి)

వారికి శిక్షణ ఇచ్చేందుకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. అలాగే... రాష్ట్రంలోని ఎంసీహెచ్ఆర్డీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఇతర ప్రముఖ విద్యా సంస్థలతోనూ పనిచేసేందుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందన్నారు. అన్ని రంగాల్లోనూ మారిషస్ కు సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. డిసెంబర్ 7,8 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026"లో పాల్గొనాలని మంత్రి లుచ్‌మనన్ పెంతియాను ఆహ్వానించారు. సమావేశంలో సెక్రటరీ ఫర్ పబ్లిక్ సర్వీస్ దేవేంద్ర గోపాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్ (ఏఐపీఎస్ఐ) బోర్డ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నికోలస్ రాగోదూ , ఏఐపీఎస్ఐ రిజిస్ట్రార్ డా. రమేష్ దుర్బరీ, ఎంఈఏ బ్రాంచ్ సెక్రటేరియట్ హెడ్ మాధవ్ ఆర్. సుల్ఫులే, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీఈఅండ్ సీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో డ్రోన్లతో వైద్య సేవలు.. సీఎం చంద్రబాబు ప్రకటన

మొదటి పేజీ తరువాయి)

బృహత్తర ప్రాజెక్టును త్వరలో విస్తృతం చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సాంకేతికత ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చినప్పుడే దానికి నిజమైన సార్థకత లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో తలపెట్టిన డ్రోన్ ప్రాజెక్టును సమీక్షించినట్లు చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్పందిస్తూ, రహదారి సౌకర్యాలు పరిమితంగా ఉండే గిరిజన ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందించడంలో డ్రోన్లు విప్లవాత్మక మార్పులు తీసుకువస్తాయని అన్నారు. డ్రోన్ల ద్వారా రక్త నమూనాలను సేకరించడం, అత్యవసర ఔషధాలను వేగంగా చేరవేయడం వంటివి ఈ ప్రాజెక్టులో కీలకమని వివరించారు.ఈ వ్యవస్థ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను (పీహెచ్‌సీ) జిల్లా ఆసుపత్రులతో, ఇతర వైద్య విభాగాలతో అనుసంధానించడం సులభతరం అవుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఉన్న ఈ విధానాన్ని మరింత వ్యవస్థీకృతం చేసి, అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మారుమూల ప్రాంతంలో నివసించే ప్రతి పౌరుడికీ నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. టెక్నాలజీ సహాయంతో ఆరోగ్య సేవలను మరింత వేగవంతం చేసి, ప్రజల ప్రాణాలను కాపాడే వ్యవస్థలను బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ ద్వారా ఈ వివరాలను పంచుకున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

మొదటి పేజీ తరువాయి)

మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు.క్యాలెండర్లు తనిఖీ చేయడం వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

## నకిరేకల్ నియోజకవర్గంకు సెప్టెంబర్ 05వ తేదీన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం తెలిపారు

**నల్లగొండ ఆగస్టు 29 విజయ కెరటం ప్రతినిధి**



ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నకిరేకల్ పట్టణంలో నూతనంగా నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభించడంతో పాటు, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం నకిరేకల్ పట్టణం మినీ స్టేడియంలో నియోజకవర్గ స్థాయి భారీ బహిరంగ సభ ఉంటుంది , కాబట్టి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ పర్యటన నియోజకవర్గ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుందని, ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా కీలక అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో టీచర్లకు ప్రత్యేక టెట్

తెలంగాణలో ఇన్-సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. 2026 విద్యా సంవత్సరానికి గాను సెప్టెంబర్ 8, 9 తేదీల్లో ఈ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది.ఈ ప్రత్యేక టెట్ కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 24,983 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలను ప్రతిరోజూ మూడు షిఫ్టుల్లో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 9:00 గంటల నుంచి 11:30 వరకు, మధ్యాహ్నం 2:00 గంటల నుంచి 4:30 వరకు వివిధ సెషన్లలో పరీక్షలు జరుగుతాయి. సెప్టెంబర్ 8న పేపర్-1, పేపర్-2 (తెలుగు, ఇంగ్లీష్ మీడియం) పరీక్షలు నిర్వహిస్తారు. సెప్టెంబర్ 9వ తేదీన మిగిలిన మాధ్యమాలకు సంబంధించిన పేపర్-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ, సంబంధిత పాఠశాలల్లో పనిచేస్తూ, ఇప్పటికీ నిర్దేశిత అర్హత ప్రమాణాలను సాధించని ఉపాధ్యాయుల కోసమే ఈ ప్రత్యేక టెట్‌ను నిర్వహిస్తున్నారు. హాల్ టికెట్లు, ఇతర పూర్తి వివరాల కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ schooledu.telangana.gov.in సందర్శించాలని విద్యాశాఖ సూచించింది.

# దశాబ్దాల భూ సమస్యకు పరిష్కారం

మొదటి పేజీ తరువాయి)

ఉన్న 9 గ్రామాల భూ సమస్యకు పరిష్కారం చూపించి రైతులకు పట్టాలు అందించడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. భూమి పట్టాతో రైతుకు హక్కు, ఇందిరమ్మ ఇంటితో కుటుంబానికి ఆత్మగౌరవం కలుగుతుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, కేంద్రం నుంచి నిధులు వచ్చినా రాకపోయినా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గుడిసె లేని తెలంగాణే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని పేర్కొన్నారు.అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, ఇళ్లు, మౌలిక వసతుల అభివృద్ధిని ప్రభుత్వం కొనసాగిస్తోందన్నారు. హం విధానంలో రూ.36 వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ మందుల సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# టిబెట్‌లోనూ జలవిలయం.. నిజాలు దాస్తున్న డ్రాగన్

మొదటి పేజీ తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతుండగా, చైనా ప్రభుత్వం మాత్రం వాటిని తన దేశంలో మీడియాలో కనపడకుండా కఠిన చర్యలు చేపట్టింది. వరద విలయం తీవ్రతను, వాస్తవ నష్టాన్ని కప్పిపుచ్చుతూ సమాచారంపై ఉక్కుపాదం మోపుతోంది.ఆగస్టు 26న సంభవించిన ఈ ప్రకృతి విపత్తులో, గైరాంగ్ సరిహద్దు క్రాసింగ్ వద్ద వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తూ వాహనాలను, ఇతర వస్తువులను కొట్టుకుపోతున్న దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ప్రాణభయంతో జనం పరుగులు తీస్తున్న ఈ వీడియోలు అంతర్జాతీయ సోషల్ మీడియా వేదికలపై వేగంగా వ్యాపించాయి. అయితే, చైనాలోని సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి ఇలాంటి వీడియోలను అధికారులు తక్షణమే తొలగించారు.అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ఆదేశించిన సహాయక చర్యలకు మాత్రమే ప్రభుత్వ మీడియా ప్రాధాన్యతనిస్తోంది తప్ప, ప్రాణ, ఆస్తి నష్టం వివరాలను కానీ, బాధితుల వెతలను కానీ బయటి ప్రపంచానికి తెలియనివ్వడం లేదు. టిబెట్‌లోని గైరాంగ్ కౌంటీలో కొద్దిమంది మరణించారని, విదేశీయులతో సహా వందలాది మంది గల్లంతయ్యారని చైనా అధికారులు ప్రకటించారు. అయితే, ప్రభావితమైన గ్రామాల వివరాలపై కానీ, నష్టం పూర్తి స్థాయిపై కానీ ఇప్పటికీ స్పష్టత ఇవ్వడం లేదు. మరోవైపు, నేపాల్ సరిహద్దు వైపు నుంచి వరద నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు, చిత్రాలు వెలువడుతుండగా, టిబెట్ వైపు మాత్రం సమాచారాన్ని పూర్తిగా నియంత్రించడంపై మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. హిమానీనదం (గ్లేసియర్) విచ్ఛిన్నం వల్లే ఈ ఆకస్మిక వరదలు సంభవించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సరిహద్దుకు ఇరువైపులా గాలింపు, సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఖర్గేకు న్యాయం చేయాలి : రాహుల్ గాంధీ డిమాండ్

మొదటి పేజీ తరువాయి)

మహేంద్ర భట్ ఈ చర్యను సమర్థిస్తూ వ్యాఖ్యానించిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. రాజ్యసభ ప్రతిపక్ష?నేత పట్ల ఇటువంటి చర్యలకు పాల్పడితే.. ఇక పాఠశాలలో నాలుగేళ్ల చిన్నారి పట్ల ఎలా వ్యవహరిస్తారో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ఘటన బిజెపి-ఆర్ ఎస్ఎస్ మనస్తత్వాన్ని బయటపెడుతోందని, దళితులు గౌరవంగా,విజయంతో జీవించడం వారికి ఇష్టంలేదని దుయ్యబట్టారు. ఈ నెల8వ తేదీన హల్ద్వానిలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన విజయ శంఖనాద్ ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్ష?్డు ఖర్గే ప్రసంగించారు. రెండు రోజుల తర్వాత, ఆ ప్రదేశం అపవిత్రమైందంటూ శ్రీరామ్ సేన సభ్యులు శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే.

# క్రీడాకారులకు కొత్త ఊతం రూ.40 లక్షలతో స్విమ్మింగ్ పూల్ ప్రారంభం





**వరంగల్, విజయ కెరటం ఆగస్టు 29:**

బాలసముద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ (డిఎస్ఏ) ఆధ్వర్యంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన స్విమ్మింగ్ పూల్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. క్రీడా రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు మెరుగైన మౌలిక వసతులు అవసరమని తెలిపారు. స్విమ్మింగ్‌తో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎంపీ తెలిపారు. నూతన స్విమ్మింగ్ పూల్‌ను క్రీడాకారులు, యువత సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం అందించడం అభినందనీయం జిల్లా కలెక్టర్





**నల్లగొండ ఆగస్టు 29 విజయ కెరటం ప్రతినిధి**

క్షయ వ్యాధి బాధితులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించడం ఎంతో మంచి కార్యక్రమమని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రిచ్ ఎన్ఎస్ఐఎల్ కంపెనీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సుమారు 750 మంది క్షయ వ్యాధి బాధితులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం సుమారు 1,400 మంది క్షయ వ్యాధి బాధితులు ఉన్నారని తెలిపారు. వారిలో 750 మందికి న్యూట్రిషన్ కిట్లు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవడంలో మందులతో పాటు పౌష్టికాహారం కూడా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కంపెనీ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల కింద జిల్లాలోని అడవిదేవులపల్లి, గుడిపల్లి, తిరుమలగిరి (సాగర్), పెద్దవూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సుమారు రూ.17 లక్షల వ్యయంతో ఫర్నిచర్ అందజేయడం కూడా శుభపరిణామమని జిల్లా కలెక్టర్ అన్నారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా జిల్లాలో మరిన్ని ఆరోగ్య, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా దేవరకొండ, నాగార్జునసాగర్ వంటి వెనుకబడిన ప్రాంతాల్లో ఆరోగ్య రంగానికి మరింత సహాయం అందించేలా సంస్థలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోరారు. క్షయ వ్యాధి బాధితుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు కూడా సహకరించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. రిచ్ ఎన్ఎస్ఐఎల్ కంపెనీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి. జిల్లా వైద్యాధికారి రాహుల్. రిచ్ కంపెనీ చైర్మన్ రాధాకృష్ణ సీఈవో లక్ష్మి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ నగేష్ సూపర్వైజర్ అనిల్ సైదులు. సిబ్బంది . క్షయ బాధితుల అటెండర్స్ పాల్గొన్నారు

# క్రైమ్ పారామీటర్ల అమలులో నల్లగొండ జిల్లా పోలీస్ ఉత్తమ ప్రతిభ

**8 అంశాల్లో సమగ్ర పనితీరుతో క్లస్టర్-3లో నల్లగొండకు అగ్రస్థానం ..**

**నల్లగొండ ఆగస్టు 29ఉమ్మడి జిల్లా ప్రతినిధి. విజయ కెరటం**

రాష్ట్రస్థాయిలో క్రైమ్ పారామీటర్ల అమలు, పోలీస్ శాఖ పనితీరుకు సంబంధించి నిర్వహించిన సమీక్షలో నల్లగొండ జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచింది. రాష్ట్రంలోని వివిధ పోలీస్ యూనిట్ల పనితీరును సమీక్షించిన అధికారులు, 8 కీలక అంశాల్లో సమగ్ర పనితీరు ఆధారంగా నల్లగొండ జిల్లాను క్లస్టర్-3లో అగ్రస్థానంలో నిలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కి డీజీపీ సీవీ ఆనంద్ శనివారం ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది సమష్టి కృషి, అంకితభావంతో ఉత్తమ ఫలితాలు సాధించడంపై డీజీపీ ప్రశంసలు తెలిపారు..ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, అన్ని రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డీజీపీ సీవీ ఆనంద్ జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ సాధించిన ఈ విజయంపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనతకు కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి బృందాలందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



## జగిని సక్కు బాయి మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . ఆగస్టు 29. విజయ కెరటం.**

నల్గొండ పట్టణంలోని ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త జగిని వెంకన్న తల్లీ జగిని సక్కు బాయి మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. జగిని వెంకన్ కి , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, జగిని సక్కు బాయి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## జగిని సక్కుబాయి మృతి పట్ల సంతాపం.

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.**

**నల్లగొండ ఆగస్టు 29 ఉమ్మడి జిల్లా ప్రతినిధి విజయ కెరటం**



నల్లగొండ నగరం లోని ప్రముఖ వ్యాపారవేత్త జగిని వెంకన్న మాతృమూర్తి జగిని సక్కుబాయమ్మ మరణించడం తో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ లోని వారినివాసం లో పార్థివ దేహాన్ని సందర్శించి,కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. జిల్లా గ్రంధాలయ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నగర పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

## ప్రీతం కుమార్ తల్లికి అర్షం అశోక్ నివాళి

**కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి**

**వరంగల్, విజయ కెరటం ఆగస్టు 29:**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరిగారి ప్రీతం కుమార్ తల్లి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అర్షం అశోక్ ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రీతం కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అర్షం అశోక్ మాట్లాడుతూ తల్లి మరణం కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధువులు తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.

## వనం భాస్కర్‌కు అయూబ్ అండ

**ఎల్ఓసీ ద్వారా ఉచిత వైద్యం అందేలా ప్రత్యేక చొరవ**

**వరంగల్, విజయ కెరటం ఆగస్టు 29:**



వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వనం భాస్కర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ప్రత్యేక చొరవ తీసుకుని, ఎల్ఓసీ ద్వారా ఉచితంగా వైద్యం అందేలా అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అయూబ్ మాట్లాడుతూ.. తన ఎదుగుదలకు సహకరించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ జర్నలిస్టులంటే తనకు ప్రత్యేక అభిమానం ఉందని, వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. ఎల్ఓసీ నిధుల ద్వారా వనం భాస్కర్‌కు చికిత్స అందేలా సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి మహమ్మద్ అయూబ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వనం భాస్కర్ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు. జర్నలిస్ట్ వనం భాస్కర్ ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను అండగా ఉంటానని అయూబ్ తెలిపారు.

## నల్లగొండలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం

**నల్లగొండ, ఆగస్టు 29: విజయ కెరటం ప్రతినిధి**

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈరోజు నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. 29వ డివిజన్ AIMIM కార్పొరేటర్ మొహమ్మద్ భాజా సమీయొద్దీన్ (నదీమ్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని Gleneagles Hospitals -- Fortis Network Hospitals వైద్యుల సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు గుండె, కిడ్నీ, జనరల్ ఫిజిషియన్, టూ-డీ ఎకో, ECG, బీపీ తదితర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అలాగే కంటి వైద్య పరీక్షలు కూడా నిర్వహించి, అవసరమైన వారికి తదుపరి వైద్య సేవలపై సూచనలు అందించారు. శిబిరానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. 29వ డివిజన్ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.



విజయకేరటం
తెలుగు దినపత్రిక

# డయాబెటీస్‌తో బాధపడేవారికి గుడ్ న్యూస్..

### ఈ మొక్క వాడితే ప్రయోజనాలే..!



# వంకాయను అవాయిడ్ చేస్తున్నారా..!




# నాన్‌స్టిక్ పాత్రల్లో వంట చేస్తే ఆరోగ్యానికి మంచిది కాదా?



# వినాయక చవితి రోజున పొరపాటున కూడా ఈ తప్పులు చేయవద్దు ..

# బ్రష్ చేయకపోతే ఎలాంటి సమస్యలు వస్తాయో తెలుసా?



# పొడి దగ్గుతో ఇబ్బంది పడుతున్నారా..!



Printed, Published Edited and Owned by MAKSOOD AHAMED MOHAMED,H.No. 5-8-222/1, Shams Nagar, BTS Nalgonda - 508 001 (Telangana State) Printed at Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA 508 001, (Telangana State), Published From: Shekhar Graphics & Printers H.No. 5-12-719, BTS, NALGONDA - 508 001 (A.P.), Editor: MAKSOOD AHAMED MOHAMED Cell: 9908408528